
సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 02, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 20,78,057.

# జిల్లా స్థాయి సైన్స్‌డే ప్రతిభా పాటవ పోటీలు



## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః జిల్లాలో సైన్స్‌డే 2024 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ టెక్నాలజీ(టి.ఎస్.సి.ఓ.ఎస్.టి) అలాగే ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్, రీసెర్చ్ ఇనిస్టూట్(ఇ.సి.టి.ఆర్) సంయుక్తంగా నిర్వహించే పోటీలు ప్రధానాంశంగా సుస్థిరాభివృద్ధి కొరకు సైన్స్ వినియోగించుట అనే అంశం పై ఈనెల 8న గురువారం స్థానిక జూనియర్ కళాశాల నందు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 వరకు ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి ఉప అంశాలైన 1.(వ్యర్థాలను తగ్గించడం), 2.(ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం తగ్గించడం),3.(ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం), 4.(సుస్థిరాభివృద్ధి నిచ్చే ఆహారపు అలవాట్లు పాటించ డం),5.(ప్లాస్టిక్ వినియోగంవద్దు), 6.(నీటి పరిరక్షణ),7. (శక్తి నిచ్చే వనరులు కాపాడుట), అలాగే ఇక్కడ తెలిపిన అంశాలు వారిగా ప్రతిభా పోటీలు అని.... 1.బొమ్మలు గీయడం, 2.పద్యాలు,3.పాటలు,4.వక్తృత్వ పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ పోటీలలో జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు, కళాశబూల విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. జిల్లాలోని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అలాగే స్పెషల్ ఆఫీసర్స్, విద్యార్థులను పోత్రహించి సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ నాలుగు అంశాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తారు. గెలుపొందిన (12) మందిని ఈ నెల 28 వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాల కొరకు జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు(9989457087)ను సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆపరేషన్ స్మైల్-ఎక్స్ కార్యక్రమం ద్వారా

# 59 మంది బాలలకు విముక్తి

### బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి



*నల్లగొండ జిల్లా బ్యూరో*

నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాల బాలికలను గుర్తించి, వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి అని జిల్లా ఎస్పీ చందనాదీప్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల జనవరి 1వ తేదీ నుండి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నెల రోజులుగా నిర్వహించిన ఆపరేషన్ సైల్-ఎక్స్ కార్యక్రమం ద్వారా 59 మంది బాలలను గుర్తించడం జరిగింది. వీరిలో 58 మంది బాలురు, ఒక బాలికను గుర్తించి 49 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగినది అన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరి చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరికి గురైతే సంబంధిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు. నెల రోజులుగా జిల్లాలో సబ్ డివిజన్ వారీగా మూడు పోలీస్ టీమ్స్ పని చేయడం జరిగినది. లేబర్, చైల్డ్ కేర్, రెవెన్యూ, హెల్త్, ఐసిడిఎస్, శిశు సంక్షేమ అధికారులతో సమన్వయంగా కలిసి పని చేశారన్నారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరికి గురవుతున్న పిల్లలు ఉన్న పోలీసులకు, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలి అని బాల కార్మిక వ్యవస్థకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ కోరారు. ఇలాంటి పిల్లలను గుర్తించి పోలీస్ బరోసా సెంటర్, షీ టీమ్స్, డివిజన్ అధికారుల ద్వారా పిల్లలకు, తల్లిదండ్రులు, ఇండస్ట్రీయల్ యాజమానులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని అన్నారు.

# సర్పంచ్‌లుగా పదవి విరమణ చేస్తున్న మీ అందరికి నా శుభాభినందనలు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత ఐదు సంవత్సరాలుగా మీ గ్రామాల అభివృద్ధికి చిత్త శుద్ధితో మీరు చేసిన సేవలు అభినందనీయం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులోను మీ మీ గ్రామాల అవసరాలు ముఖ్యంగా మంచినీరు, విద్యుత్, విద్యా, వైద్య సంబంధ సమస్యలు ఎప్పటికప్పుడు నా దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కారానికి కృషిచేసారు. మీ పిరియడ్‌లో గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు, ప్రకృతి వనాలు, వైకుంఠ దామాలు, గ్రామానికో ట్రాక్టర్ కొనుగోలు చేసి, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసుకొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచగలిగారు. మీ సహకారంతో పేద వర్గాలవారికి వైద్య ఖర్చులకు రాష్ట్రంలోనే అత్యధికముగా సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం అందించగలిగాము, ఎస్‌డిఎఫ్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, నిధుల ద్వారా సిసి రోడ్ల నిర్మాణం ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో నాకు సహకారం అందించిన మీకు మరోసారి అభినందనలు తెలియచేస్తున్నాను. ఇక ముందు కూడా గతంలో వలె అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయవలసిందిగా కోరుతున్నాను.

# సిఐ వెంకటేశ్వర్లును సన్మానించిన బిఎస్పీ నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లును గురువారం బిఎస్పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల అధ్యక్షులు మేడి సంతోష్, ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మండల మహిళా కన్వీనర్ బందెల అనిత, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు జీవన భృతి నెలకు రూ॥10వేలు ఇవ్వాలి

### - వెంకటేశం



భువనగిరి మేజర్‌న్యూస్ః ఆటో డ్రైవర్లకు ప్రతి నెల జీవన భృతి కింద రూ॥10వేలు ఇవ్వాలని వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బందారపు వెంకటేశం డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా భువనగిరి టూ మోత్కుర్ రూట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జెండా దిమ్మెను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఇటివల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన "ఆరు గ్యారంటి" పథకాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యంను కల్పించడంతో ఆటో కార్మికులు తమ జీవనోపాధిని కోల్పోవడం జరిగినదని తెల్పారు. ఆటోలకు కోత్త బస్టాండ్‌లో స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. నేడు ఆటోవాలలు ప్రతి రోజు 200,300 మాత్రమే సంపాదించడం జరుగుతుందని తెల్పారు. వీరికి ప్రతి నెల పదివేల జీవన భృతిని ఇవ్వాలని లేనిచో రాబోయో రోజులలో పోరాటాలు నిర్వహిస్తామని తెల్పారు. ఈ కార్యక్రమములో పలువురు ఆటో నాయకులు పాల్గోన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కలసిన జిట్టా బాలకృష్ణారెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ః మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇటివల జరిగిన శాసనసభ ఎన్నికలలో గెలిచి తరువాత, జరిగిన పరిణామాల తరువాత గురువారం రోజు తెలంగాన ఆసేంబ్లీ స్పీకర్ దగ్గర ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్బంగా, తెలంగాణ ఉద్యమాల ధీరుడు జిట్టా బాలకృష్ణారెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెల్పారు.

## కార్మికుల హక్కుల కోసం



మేళ్ళచెరువు రూరల్, మేజర్‌న్యూస్ ః మేళ్లచెరువు మండలం రామపురం గ్రామంలో ప్రియా సిమెంట్ కాంట్రాక్ట్ కార్మికుల సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ (సిఐటియూ) ఆధ్వర్యంలో ఈ నెల 16న జరుగు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సమావేశం, పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు శీలం శ్రీను, సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ యూనియన్ జల్లా నాయకులు వట్టెపు సైదులు, యూనియన్ అధ్యక్షులు నాగేశ్వరరావు నాయకులు ప్రకాష్, అజముద్దీన్, శ్రీను, మరియదాస్, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ఓబిసి కో-అర్డినేటర్ బెండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలను భువనగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హల్‌లో కాంగ్రేస్ నాయకుల మధ్య ఘనంగా జరిగినది. ఈ జన్మదిన వేడుకలలో పిసిసి ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్ జన్మదిన వేడుకల సందర్బంగా కేక్ కట్ చేసి జన్మదిన శూభాకాంక్షలు తెల్పారు. కాంగ్రేస్ పార్టీలో ఉన్నత స్దానంలో ఉంటు, భగవంతుడు దీవించాలని కోరారు. ఈ జన్మదిన వేడుకలలో యూత్ కాంగ్రేస్ నాయకులు ఎడమ ప్రవీణ్, ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షులు నోముల తరుణ్, కాంగ్రేస్ పార్టీనాయకులు అవైస్ చిస్తీ, ఎండి మజర్, గుజ్జ పవన్, గుజ్జ రంజిత్, మండల కాంగ్రేస్ నాయకులు ఎండీ ఫస్సుయుద్దీన్, చిన్నాబత్తిని లూర్ధయ్య, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశ్ తదితరులు పాల్గోన్నారు.

## కల్మల చెరువు గ్రామ అభివృద్ధి మా లక్ష్యం

### మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాంరెడ్డి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం పూర్తి అయినందున గ్రామ పంచాయితీ, వార్డు నెంబర్లకు గ్రామ పంచాయితీ స్వీపర్ల ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సర్పంచ్ కి, వార్డు నెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయసీతారాం రెడ్డి మాట్లాడుతూ, మా తుది శ్వాస వరకు కల్మల చెరువు గ్రామ అభివృద్ధి కొరకు పని చేస్తామని తెలియజేశారు. ఈ ఐదు సంవత్సరాలు నాకు సహకరించిన వార్డు నెంబర్లకు, గ్రామపంచాయితీ సిబ్బందికి, గ్రామ ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వార్డ్ నె ంబర్లు, కో ఆప్షన్ నెంబర్లు, పంచాయితీ కార్యదర్శి భద్రయ్య, బిల్ కలెక్టర్ రమేష్, గ్రామ పంచాయితీ స్వీపర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

### న్యాయవాది జె.రమేష్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం వెనకబడిన ఈ గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో నల్లగొండ జడ్పీ చైర్మన్‌గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సుదీర్ఘ అనుభవం ఉన్న గిరిజన నాయకుడు, పరిపాలన అనుభవం ఉన్న నేతగా దేవరకొండ నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆపద్బాంధవుడు, ఎమ్మెల్యే మంత్రి పదవికి అన్ని అర్హతలు ఉన్న బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ ప్రజా జీవితమే తన పరమావధిగా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మంత్రి ఇవ్వాలి అని దేవరకొండ సివిల్ జూనియర్ కోర్టు న్యాయవాది జే. రమేష్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కారారు.

## పిఆర్‌టియూ తెలంగాణ అడవిదేవులపల్లి మండల కాలమాణి ఆవిష్కరణ



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడవిదేవులపల్లి, కెజిబివి అడవిదేవులపల్లిలో గురువారం పీఆర్‌టీయూ తెలంగాణ మండల క్యాలెండర్ జి.ప.ఉ. పాఠశాల ప్రధానోపాధ్యయులు అబ్బాస్ అలీ చేతుల మీదుగా ఆవిష్కరించబదింది. ఈ కార్యక్రమంలో స్థానిక కే జీ బీ వీ పాఠశాల ఎస్ ఓ నాగలక్ష్మి, పిఆర్‌టియూ తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్రామ్, ఉపాధ్యక్షులు ధరావత్ సైదులు, జిల్లా మహిళా కార్యదర్శి పాతులోతు మౌనిక, స్థానిక జి.ప. ఉ. పాఠశాల బృందం, కె.జి.బి.వి ఉపాధ్యాయ బృందం, నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గ అధ్యక్షులు ఎస్.కె. మహమ్మద్, ప్రదాన కార్యదర్శి ఇట్టిమల్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజమూరి సైదులు, గౌరవాధ్యక్షులు చింతమల్ల కల్పన, కోశాధికారి మడతనపల్లి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీలు అమలు చేస్తాం

### ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని గొడకండ్ల, వీటి నగర్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే అమలు పరచి నట్లు ఆయన తెలిపారు. బుధవారం సాయంత్రం గోడకొండ్ల స్కూల్ బిల్డింగ్ ప్రారం భోత్సవం, వీటినగర్‌లోని బీసీ భవన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, వార్డ్ నెంబర్ మామిడి మాధవి పరమేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.


## ఏఐవైఎఫ్‌లో రామకృష్ణ పాత్ర మరువలేనిది

మేళ్లచెరువు రూరల్, మేజర్‌న్యూస్ ః మేళ్లచెరువు మండలంలో సిపిఐ అనుబంధ యువజన సమాఖ్య ఏఐవైఎఫ్‌లో ఉప్పతల రామకృష్ణ ది నిర్మాణాత్మకమైన పాత్ర అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం మేళ్లచెరువు మండల కేంద్రంలో దివంగత ఏఐవైఎఫ్ నాయకుడు ఉప్పతల రామకృష్ణ సంతాప సభలో పాల్గొన్న వారు ముందుగా రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐలో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న నాయకుడు రామకృష్ణ ఆకస్మాత్తుగా దురదృష్ణవశాత్తు మన నుంచి దూరం కావడం బాధాకరమని, నిరుద్యోగ భృతిని ప్రభుత్వం అమలు చేయాలని, అర్హత ఉన్న నిరుద్యోగులకు ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పించి ఆదుకుంటే ఎంతో నైపుణ్యం కలిగిన మట్టిలోని మాణిక్యాల వంటి యువకులు మన సమాజంలో ఉన్నారని వారి నైపుణ్యాన్ని వాడుకుంటే రాష్ట్రం, దేశం ఎంతో ముందుకు వెళుతుందని నిత్యం తపించే వాడని..... అలాంటి రామకృష్ణ మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన ఆశయ సాధన కోసం ఏఐవైఎఫ్ కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని, సమాజంలోని యువత చెడు మార్గం పట్టకుండా సన్మార్గంలో నడిచి దేశ సమగ్రతకు సమైక్యతకు అంకితం కావాలని అదే రామకృష్ణకు ఇచ్చే ఘన నివాళి అని వారు అన్నారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు పోటు కళావతి, మహిళా సమాఖ్య సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, మేళ్లచెరువు మండల సిపిఐ కార్యదర్శి సారెడ్డి పాపిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకుడు గొంగిడి భద్రారెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు యల్లబోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం, శ్రీనివాసరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ, ప్రధాన కార్యదర్శి మల్లయ్య పాల్గొన్నారు.

# అల్పాహారం లేక... ఆకలి కేకలు

## నిలిచిపోయిన పథకము

## పట్టించుకోని విద్యాశాఖ



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుకోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం అల్పాహార పథకం జిల్లాలో నిలిచిపోయింది. గతేడాది అక్టోబర్ 26న ప్రతి మండలానికి ఒక పాఠశాలలో ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినా సకాలంలో బిల్లులు మంజూరు చేయకపోవడం, ప్రభుత్వం మారడంతో ముందుకు పాగడం లేదు. ప్రస్తుతం చాలా చోట్ల పథకం నిలిపివేయడంతో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు ఉండటంతో ఉదయమే బడికొస్తూ పస్తులతో ఇబ్బందులు ఎదురొటున్నారు. పేద విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం అమలవుతున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులే ఈ పథకాన్ని నెట్టుకొచ్చారు. జిల్లా వ్యాప్తంగా మొదట నియోజకవర్గానికి 2, తర్వాత మండలానికి 1, చొప్పున 24 పాఠశాలలను ఎంపిక చేసి అమలు చేశారు. ఈ పథకం నిర్వహణ కోసం ఒక్కొ విద్యార్థికి రూ. 10.50 చొప్పున నిర్వహించారు. మొన్నటి దాకా అడపాదడపా ఊహించిన బిల్లులు సైతం సకాలం లో రాకపోవడంతో తలకు మించిన భారంగా మారింది. వారు సైతం విద్యార్థులకు అల్పాహారం అందించడం మానేశారు. జల్లా వ్యాప్తంగా ఉదయం పూట విద్యార్థులు తినకుండానే పాఠశాలకు రావాల్సిన పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం బోజనం అందించే వరకు పస్తులతో పాఠశాలలో ఉండాల్సిందే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని కొనసాగిస్తే పేద విద్యార్థులకు మేలు జరిగే అవకాశం ఉందని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# గెస్ట్ లెక్చరర్లలకు న్యాయం చేయండి



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రిభువనగిరి జిల్లాలో 15 మంది గెస్ట్ లెచ్చరర్లకు జరిగిన అన్యాయాన్ని వారు 'క్యూ'న్యూస్ ద్వార తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగినది.గత విధ్యా సంవత్సరం హైకోర్టు అనుమతితో రాష్ట్ర వ్యాప్తంగా 1654 మంది గెస్ట్ లెక్చరర్లు తమ విధులలో చేరడం జరిగినది.కాని జిల్లాలో 39 మంది గెస్ట్ లెక్చరర్లు ఉంటే కేవలం 24 మందికి మాత్రమే జీతాలు వస్తున్నాయని,మిగతా 15 మందికి గత 6 నెలలుగా జీతాలు రావడంలేదని అన్నారు.ఈ 15 మంది పేర్లు అసలు బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియట్‌లో లేవని ఆర్జేడీ చెప్పడంతో,ఈ 15 మంది జీవితాలు అగమ్యగోచరంగా తయారైనాయి.ఈ సందర్భంగా తమ సమస్యలను 'క్యూ'న్యూస్ ద్వార తెలపాలనీ ఈ విధంగా చేయడం జరిగినది.ఇటివల ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జమ్స్‌కి తమ పేర్లు వచ్చినప్పటికి,తమను విధులలో తీసుకోవద్దు అని ఆర్జేడీ ఆదేశాలు ఇచ్చారని,తమను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదుకోవాలని కోరారు.

# చిత్తనురి రాముడు మృతి బాధాకరం

## నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణానికి చెందిన చిత్తనురి రాముడు మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఆయన మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కౌన్సిలర్ ముడవత్ జయప్రకాష్ నారాయణ, నల్లగసు సత్యనారాయణ, గుదేటి సత్యం, బొడ్డుపల్లి కృష్ణ, పాత్లవత్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చి

# గ్రామ ప్రజల మన్ననలను అందుకోవడం సంతోషంగా ఉంది

## - పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : గ్రామ సర్పంచ్‌గా ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చి గ్రామ ప్రజల మన్ననలను అందుకోవడం సంతోషంగా ఉందని పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ కైతా రమేష్ అన్నారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామపంచాయతీ ఆవరణలో పాలకవర్గానికి, గ్రామ సర్పంచ్ వీడ్కోలు సమావేశాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి కైత రమేష్ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాభివృద్ధి లో భాగంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పాలకవర్గం, ప్రజల సహకారంతో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, తదితర పథకాలను పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేరవేయడంలో శక్తివంచనున్న లేకుండా కృషి చేశానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మండలంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజలు పాలకవర్గం గ్రామ సర్పంచిని శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించి వీడ్కోలు పలికారు. ఇన్ని సంవత్సరాల కాలంలో తనకు సహాయ సహకారాలు అందించినందుకు ప్రజలకు, పాలకవర్గానికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జీ ఎంపీడీఓకు అభినందనలు తెలిపిన సర్పంచ్ దొంగల లక్ష్మినారాయణ

కోదాడ, మేజర్‌న్యూస్ : ఇన్‌చార్జీ ఎంపీడీఓగా భాధ్యతలు చేపట్టిన రామచంద్ర రావుకు తొగర్రాయి సర్పంచ్ దొంగల లక్ష్మినారాయణ అభినందనలు తెలిపారు.



పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గుడిబండ సర్పంచ్ అలివేలు మంగమ్మ, ఎపీఓ పాండురంగారావు, క్షత్రయ్య పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్‌కి కిరణ్ కుమార్ రెడ్డి దరఖాస్తు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వానికి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శాలిగౌరారం మండల వాసి చామల కిరణ్ కుమార్ రెడ్డి తమ దరఖాస్తును గురువారం నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి చేశారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నందున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో టపిసిసి అధికార ప్రతినిధులు భవాని రెడ్డి, సుధీర్ రెడ్డి, ఇన్సూరెన్స్ చైర్మన్ పవన్ మల్లాడి, టి పి సి సి మీడియా కోఆర్డినేటర్ వచన్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాల రమాదేవికి శుభాకాంక్షలు తెలిపిన చాకలి శేరిపెల్లి గ్రామస్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రభుత్వ ఏఎన్ఎంగా పుష్పాల రమాదేవి ఎన్నికైన సందర్భంగా చాకలి శేరిపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల శ్రీశైలం, మేనమామ రవి, మదార్, బంధువులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు. ప్రస్తుతం పుష్పాల రమాదేవి హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్నారు.

# సాయిమందిరంలో పూజలు, అన్నదానం

## హాజరైన ఆర్డీఓ శ్రీరాములు



కోదాడ, మేజర్ న్యూస్ : మండలంలోని నల్లబండగూడెం గ్రామంలోని సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. ఆర్డీఓ శ్రీరాములు హాజరయ్యారు. ఆర్డీఓ శ్రీరాములను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, ముంద్రా శ్రీను, ఆదినారాయణ, శేషు, సాయి శర్మ పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందించిన చల్లా తేజ



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని రామచంద్రాపురం గ్రామములోని యువకులకు క్రికెట్ కిట్‌లు, విద్యార్ధులకు (10వ తరగతి)అల్ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేసారు.ఈ సందర్బంగా చల్లా తేజ మాటలాడుతు యువకులు క్రీడల పట్ల మెగ్గు చూపాలని,అప్పుడే శారీరక,మానసిక దృడత్వాన్ని పోందుతారని తెల్పారు.విద్యార్థులు భాగా చదివి ఉన్నత స్దితిలోకి రావాలని కోరారు. ఆనంతరం ఇటివల ఆటో కార్మికుడు చింతల జాంగీర్ రోడ్డు ప్రమాదానికి గురై, చికిత్స పోందుతు ఇంటిలో ఉండగా అతనికి ఆర్ధిక సహాయంను అందించారు. ఈ కార్యక్రమములో గ్రామ శాఖ ఆద్యక్షులు ఎడమ పెంటయ్య, ఎన్ఎస్‌యూఐ మండల అద్యక్షులు భువనగిరి ఉపేందర్,తదితరులు పాల్గోన్నారు.

# పేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యాలు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః పొనుగోడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం బాధావత్ సోమ్లా నాయక్, సోని దంపతులకు ముగ్గురు సంతానం కలరు. సోంలా తన స్వంత గ్రామం అయిన కాకార్వాయి నుంచి బతుకు దెరువు కోసం పొనుగోడు గ్రామానికి వలస వచ్చి జీతం చేస్తూ తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. ఆయన కుమారుడు శేఖర్ నాయక్‌ని బీఎస్సీ నర్సింగ్ చదివించగా తన ప్రతిభతో ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్‌గా నీలోఫర్‌లో ఉద్యోగం సంపాదించారు. బదిలీపై సూర్యాపేట జనరల్ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. తాము పేదరికాన్ని అనుభవించాం కాబట్టి తాము పేద ఇంటి అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలి అనే ఆశయంతో త్రిపురారం కి చెందిన కృపని వివాహం చేసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో కృప ఉద్యోగం సాధించింది. దీనితో శేఖర్ నాయక్ ఆనందం వ్యక్తం చేశారు. పొనుగోడు గ్రామ ప్రజలు, వారి కుటంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# తమ్మర సాయిబాబా ఆలయంలో పూజలు, అన్నదానం



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : తమ్మర సాయిబాబా ఆలయంలో పూజలు, అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గణపవరంకు చెందిన సురగాని గురవయ్య, రామనర్సమ్మ, నాగేంద్రబాబు, అనూష, సుధీర్, మనీషా ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. బాలబోయిన శ్రీనివాస్, వెంకటరమణ, కొండ కోటయ్య, అంజమ్మ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన ఆర్ఆర్ఆర్ బాధితులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వర్కట్‌పల్లి, గోకారం గ్రామాల నుండి రీజనల్ రింగ్ రోడ్డు ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు ఎమ్మెల్సీ కోదండరాంను గురువారం తార్నాకలోని ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను వివరించడం జరిగింది. గతంలో గ్యాస్ లైను, కాళేశ్వరం లైను, గౌరెల్లి నుండి ఖమ్మం రోడ్డులు తమ భూముల నుండే పోయాయని, వీటి కోసం తమ సగం భూములు ప్రభుత్వం తీసుకుందని గుర్తు చేశారు. ఇపుడు ఆర్ ఆర్ ఆర్ కూడా తమ భూముల నుండే పోతుందని, దీని కోసం మిగిలిన భూమి కూడా పోతే తాము జీవనాధారం కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన తెలియజేశారు. అందుచేత అలైన్ మెంట్ మార్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోదండరాం ను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గోకారం గ్రామ మాజీ సర్పంచ్ గుండు దానయ్య, మాడుగుల గోపి, వెంకటేశం, జనార్ధన్ రెడ్డి, కిష్టయ్య తదితరులు ఉన్నారు. వీరి వెంట యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీంపాషా, విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్ జయప్రదం చేయాలి




చిట్యాల, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈ నెల 16 న జరిపే దేశ వ్యాప్త గ్రామీణ ( సమ్మె)బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల లో గురువారం నాడు స్థానిక రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతు కు మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) సభ్యులు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) చిట్యాల అధ్యక్ష, కార్యదర్శి లు ఏళ్ల మారయ్య, కడగంచి నర్సింహా, సంఘం నాయకులు జడల మల్లేశం, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, నాగయ్య, సత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల గ్రామాల గ్రామపంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలము మంగళవారం నాటి తో ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. గురువారం నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంధి గ్రామాల వారీగా సుంకేనపల్లి గుండ్రంపల్లి గ్రామల ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ దశరథ నాయక్,వట్టిమర్తి వణిపాకల గ్రామాల ప్రత్యేక అధికారిగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరసింహ, నేరడ ఎలికట్టే గ్రామాల ప్రత్యేక అధికారి ఆర్అండ్ బిఏఈ సంతోష్ కుమార్, ఉరుమడ్ల తాళ్లవెల్లంల వెంబాయి గ్రామాల ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో బి.లాజర్, పెదకాపర్తి ఆరెగూడెం గ్రామాల ప్రత్యేక అధికారిగా ఎంపీ ఓ ఏ.పద్మ, చిన్న కాపర్తి బోయగుబ్బ గ్రామాల ప్రత్యేక అధికారిగా ఏవో పి.గిరిబాబు, వెలిమినేడు పిట్టంపల్లి బొంగొనిచేర్వు గ్రామాల ప్రత్యేక అధికారిగా వెటర్నరీ వైద్యాధికారి జి.అమరేందర్, ఏపూరు పేరపెల్లి గ్రామాల ప్రత్యేక అధికారిగా డిప్యూటీ తహాసిల్దార్ రాగ్య నాయక్ నియమించడం జరిగింది.

# కోదాడ ఎంపీడీఓగా రామచంద్రరావు



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కోదాడ ఎంపీడీఓగా రామచంద్రరావు పూర్తి అధనపు భాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఎంపీడీఓ విజయశ్రీ పార్లమెంట్ ఎన్నికల నిమిత్తం జాజిరెడ్డిగూడెంకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో సూపరిండెంట్‌గా పనిచేస్తున్న రామచంద్రరావు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పూర్తి అధనపు భాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ మల్లెల రాణిబ్రహ్మయ్య, జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, సర్పంచులు, ఎంపీటీసీలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# రైతు సంక్షేమ సేవా సంఘం కార్యనిర్వాహక అధ్యక్షునిగా అశోక్ గౌడ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : రైతు సంక్షేమ సేవా సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షునిగా మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన వంగాల అశోక్ గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ఆలేరులో నిర్వహించిన రైతు సంక్షేమ సేవా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంగాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి రైతు క్రిమిసంహారక మందులు పిచికారి చేయకుండా సేంద్రియ పద్ధతి ద్వారా వ్యవసాయం చేసి అందరి ఆరోగ్యం కాపాడాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, ఎబినేజర్, రైతు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కేతావత్ మహేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# 10 సంవత్సరాల గడీల పాలన విముక్తి సీసీ రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపనలు చేశారు. అందులో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపల్, కొత్త గుండ్లపల్లి గ్రామంలో ఎనిమిదవ వార్డులో 15లక్షల వ్యయంతో వేయనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో భిక్షమయ్య గౌడ్ ఎమ్మెల్యే వేయించాడు 10సంవత్సరాల తర్వాత మళ్ళీ కాంగ్రెస్ పార్టీ పాలనలో వేయడం గత ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు నిదర్శనం గతంలో ముఖ్యర్ల ఆగయ్య యాదవ్ ఇంటికాడి నుండి వయా గంగసాని పెల్లి రోడ్డు వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రోడ్డు పది సంవత్సరాల తర్వాత మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గారిని ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ గ్రామంలో రోడ్డు వేయాలని ఎమ్మెల్యే గారిని కోరడంతో వెంటనే మున్సిపల్ నిధుల నుండి సీసీ రోడ్డు మంజూరు చేశారు.అలాగే గ్రామంలో అభివృద్ధి పనులు కూడా కొద్దీ సమయంలో ఎంతైనా చేసుకోండి ఏన్ని నిధులు అయినా మంజూరు ప్రభుత్వం నుండి ఇప్పిస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల తరపున కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# గుంతలు తవ్వి నిర్లక్ష్యంగా వదిలేసిన రోడ్లను వెంటనే అధికారులు బాగు చేయాలి

## కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్


ప్రమాదకరంగా ఉన్న గుంతలో అదుపుతప్పి పడిపోయిన ట్రాక్టర్


రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న గుంతలు

చౌటుప్పల్, మేజర్ న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని చిన్న కొండూరు రోడ్డు విస్తరణలో భాగంగా 9వ వార్డు చౌటుప్పల్ హైస్కూల్ ఎదురుగా ఎన్నికల ముందు హడావుడిగా రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయకుండా రోడ్డు వైపు ప్రమాదకరంగా గుంతల తవ్వి నిర్లక్ష్యంగా వదిలేయడం జరిగిందని చౌటుప్పల్ మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్ మండిపడ్డారు. గురువారం పత్రికా ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే చిన్న కొండూరు రోడ్డు లో ఎలాంటి ప్రమాద హెచ్చరిక సూచికలు లేకుండా గుంతలు తొవ్వి వదిలేయడం వలన ప్రమాదాల బారిన పడి వాహనదారులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఉదాహరణ హై స్కూల్ ముందు ఉండే రోడ్డులో టాక్టర్ బోల్తాపడటమే దీనికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చిన్న కొండూరు రోడ్డులో రోడ్డు విస్తరణ కోసం తొవ్విన గుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా నివారించాలని అధికారులను డిమాండ్ చేశారు.

### గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

### గాంధీజీ ఫౌండేషన్ రెండవ నెల సరుకుల పంపిణీ ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం





చండూరు, మేజర్‌న్యూస్ ః రెండు సంవత్సరములు వరకు ప్రతి నెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు గత నెల ఒకటో తేదీన ప్రారంభించిన నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం గురువారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు రెండవ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎస్సై ఉప్పు సురేస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం భిక్షమయ్య, చండూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత, వెంకటేశ్‌లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ కోడి శ్రీనివాసులు చండూరు మున్సిపాలిటీకి ఆదర్శవంతమైన వ్యక్తి అని, ఇతని ఆదర్శంగా తీసుకొని డ బ్బులున్న వారు పేదలకు సేవ చేయాలని అన్నారు. ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని, గాంధీజీ ఫౌండేఫన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పద్మ శాలి సంఘం కార్యదర్శి గంజి శ్రీనివాసులు, రాపోలు ప్రభాకర్, పులిపాటి గోపయ్య, పున్న ధర్మేందర్, ఏల సుధాకర్, బ్రహ్మం, కారింగు రామ్మూర్తి, ఐతరాజు మల్లేష్, చిట్టిపోలు వెంకటేష్, సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో చేరికలు

### ఎస్.కె బషీర్ ఆధ్వర్యంలో

## 300 మంది కార్మికులు సిఐటియులో చేరినారు

హాలియా, మేజర్‌న్యూస్ : టిఆర్ఎస్‌కెవి నుండి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి సమక్షంలో ఎస్.కె.బషీర్ ఆధ్వర్యంలో 300 మంది కార్మికులు హాలియాలో బారీ ర్యాలీ నిర్వహించి సిఐటి యులో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్నపాక లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సిఐటియు జిల్లా నాయకులు అవుతా సైదయ్య, దుబ్బ రామచంద్రయ్య, కందుకూరి కోటేష్, వనమాల కామేష్, కోమండ్ల గురువయ్య తదితరులు పాల్గొన్నారు.



# వర్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ జిల్లా పోరాట కమిటి సభ్యులుగా కందుల హనుమంతు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ కమిటి జిల్లా కమిటి సభ్యులుగా రామన్నపేట పట్టణానికి చెందిన కందుల హనుమంతును ఎన్నుకైన్నారు. జిల్లా వ్యాప్తంగా వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ కోసం ఏర్పాటైన కమిటికి సభ్యుడిగా భాద్యత కల్పించినందుకు, జిల్లా కన్వీనర్ యంఏ ఇక్బాల్‌కు కందుల హనుమంతు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షణ కోసం ఉద్యమిస్తానని ఆయన అన్నారు. నూతనంగా పోరాట కమిటి సభ్యులుగా ఎన్నికైనందుకు ఆవాజ్ జిల్లా కార్యదర్శి మీర్ ఖాజాఅలీ, సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అభినందనలు తెలిపారు.

# రామన్నపేట మండలంలో ప్రత్యేక అధికారులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : జనవరి 31తో గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కాలం ముగియడంతో జిల్లా కలెక్టర్, హానుమంతు కోడింతా జెడెంగే మండలంలోని 24 గ్రామ పంచా యతీలకు 12 మంది ప్రత్యేక అధికారులనునియమించిన్నాట్లు. ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. రామన్నపేట, కోమ్మాయి గుడం, తహసిల్దార్ లాల్ బహదూర్. కక్కిరేణీ,ఇస్కిళ్ళ, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి, ఎన్నారం, బాచుప్పల, డిప్యూటీ తహశీల్దార్, ఏ.శివ గణేష్, నీర్మెంల, శోభనాద్రిపురం, పంచాయతీ రాజ్ డిఈ,ఏ శ్రీనివాస్, మునిపం పుల, దుబ్బాక, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి,ఎస్ శైలజ,కోత్తగుడం, లక్ష్మాపురం, అగ్రికల్చర్ ఏఓ,ఎస్ పద్మజా, వెల్లంకి, సర్మెనిగుడం, ఆర్ డబ్యుఎస్, ఏఈ, ప్రశాంత్ రెడ్డి,బోగారం, సిరిపురం,పి ఆర్ ఏఈ, గాలయ్య,పల్లివాడ, సూరారం, వెటర్నరీ డాక్టర్,యం శ్రీధర్ రెడ్డి, బితుర్కపల్లి, కూంకుడు పాముల, వెటర్నరీ డాక్టర్,డి శాంతి బాబు,నిధానపల్లి, తుమ్మల గుడం, యంపిఓ,వి అంజిరెడ్డి, జనంపల్లి, ఊత్తటూరు, ఆర్ అండ్ బి,డిఈ,వి శహనజ్‌లు నియమితులయ్యారు.

# పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరించిన తాహసిల్దార్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం పీ ఆర్ టీ యూ మండల అధ్యక్షులు పసల విజయానంద్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పీఆర్‌టీయూ డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి పవిత్రమైనది. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బైరు చంద్రశేఖర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చొక్కారపు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఎర్ర బహుదూర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకటపురం గ్రామంలో కొలువైన శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి గుట్ట పైన ఎర్ర బహుదూర్ గత 37 సంవత్సరలుగా వాచ్ మెన్‌గా విధులు నిర్వహిస్తూ తన దైన శైలిలో దేవలాయ అభివృద్ధికి తోడ్పడి గురువారం పదవి విరమణ తీసుకున్న సందర్భంగా ఆలయ దేవాదాయ శాఖ అధికారి సల్బద్రి మోహన్ బాబు ఆలయ కమిటీ సభ్యులు బహుదూర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీకాంత్ ఆలయ కమటీ సభ్యులు అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు వీడ్కోలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని గొడకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరు. శ్రీదేవి శ్రీనివాసులకు వార్డు సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజల గూడా సహకరించారని తద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడు అందించామన్నారు. ప్రజలు అవకాశం ఇస్తే తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ఐదు సంవత్సరాలు అవకాశం ఇచ్చిన ప్రజలకు, వివిధ పార్టీల నాయకులకు, అధికారులకు సర్పంచ్ దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





**నూతనకల్ :** మండల పరిధిలోని ఎర్రపహాడ్, పెదనెమిల గ్రామాలకు చెందిన సర్పంచులను, వార్డు సభ్యులను గురువారం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామ ప్రజలు, పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు గుర్రం సత్యనారాయణ, మరాటి రామస్వామి లు మాట్లాడు తూ ప్రజా సేవ చేసే భాగ్యం మాకు ఈ 5 సంవత్సరాలు కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నామని పదవీకాలం ముగియడంతో మాకు ఈ ఘన సన్మానం ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ఇరుగు లక్ష్మమ్మ వీరస్వామి, ఐతరాజు మధు, వార్డ్ సభ్యులు నారగాని యాకస్వామి,శీలం నారాయణ,సోమయ్య, మణెమ్మ సుధాకర్, సురకంటి లావణ్య,సోమిరెడ్డి మల్లారెడ్డి, స్వప్న, ఝాన్సీ,పురం శ్రావణ్, గుర్రం వెంకన్న, కోట రామ తార, చిప్పలపల్లి రాంబాబు, అనిల్, జనార్ధన్, శంకర్ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి




గ్రామాభివృద్ధికి తన శ్రాయశక్తుల అంకితభావంతో పనిచేశానని, ఐదేళ్ల పదవీకాలం తనకు తృప్తినిచ్చిందని పంతంగి గ్రామ సర్పంచ్ బాతురాజు సత్యం తెలిపారు. గ్రామ సర్పంచ్ల ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాతురాజు సత్యం అధ్యక్షతన గ్రామ నివేదిన, వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ప్రజలందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యపడిందని సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు .ఈ సభలో పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీడ్కోలు సమావేశంలో తన ఐదు సంవత్సరాల పదవి కాలంలో చేపట్టిన అభివృద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలు మొత్తం తెలియజేస్తూ పుస్తకాన్ని విడుదల చేసి సభ్యులు, ప్రజలందరికీ అందజేశారు. భారతరాజు సత్యం నివేదికను చదివి అందరికీ వినిపించారు. ఈ వీడ్కోలు సమావేశంలో రఘునందన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, పాలకుర్ల పద్మ, చీరిక సంజీవరెడ్డి, బోయ నరసింహ, అంతటి రమేష్ ,మాజీ ఎంపిటిసి సుక్క ముత్తమ్మ, దూడల భిక్షంగౌడ్, అంతటి అశోక్, బాతరాజు ఆండాలు, ఉప సర్పంచ్ బోయ లింగస్వామి లను శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాండురంగ విటల్, వామనమూర్తి, కే బాలచందర్ రాజు, కోఆప్షన్ సభ్యులు సప్పిడి లింగారెడ్డి, దూడల కల్పన, పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** గ్రామ సర్పంచ్ ఎన్నికల సమయంలో తాను మేనిఫెస్టోలో పెట్టిన



లక్ష్యాలను ఐదు సంవత్సరాల కాలంలో నెరవేర్చి గ్రామ ప్రజల మన్ననలను అందుకోవడం సంతోషంగా ఉందని మందోళ్లగూడెం గ్రామ సర్పంచ్ బూర్గు చంద్రకళ కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రం మందోళ్లగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో పాలకవర్గానికి, గ్రామ సర్పంచ్ వీడ్కోలు సమావేశాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి బూర్గు చంద్రకళ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాభివృద్ధిలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, వీధిలైట్ల సౌకర్యం, గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పాలకవర్గం, ప్రజల సహకారంతో ఏర్పాటు చేశామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో గ్రామ పంచాయితీ అభివృద్ధికి నిధులు ఇవ్వకున్న స్థానిక సంస్థల ఆర్థిక వనరులతో నెరవేర్చి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, తదితర పథకాలను పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేరవేయడంలో శక్తివంచనున్న లేకుండా కృషి చేశానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మండలంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజలు పాలకవర్గం గ్రామ సర్పంచిని శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించి వీడ్కోలు పలికారు. ఇన్ని సంవత్సరాల కాలంలో తనకు సహాయ సహకారాలు అందించినందుకు ప్రజలకు, పాలకవర్గానికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, ఉపసర్పంచ్ బోరెం ప్రకాశ్ రెడ్డి,వార్డు సభ్యులు యాట దీపిక మురళి, పాపగళ్ళ లింగస్వామి,కొండా పూజిత స్వామి, చప్పిడి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, కస్తూరి సునీత లింగస్వామి కోఆప్షన్ సభ్యులు పగిళ్ల బాలారెడ్డి మునగాల వెంకట్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి కొండే శ్రీశైలం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మండలం వేంబావి గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి పాలకవర్గ



సభ్యుల పదవీకాలం ముగియడంతో తాళ్ల వెల్లంల, వేంబావి ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య నేత ఆధ్వర్యంలో గురువారం నాడు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నాతోపాటు సహకరించిన పాలకవర్గ సభ్యులకు గ్రామ ప్రజలకు రాజకీయాలకు అతీతంగా పని చేసినటువంటి అందరికీ తాళ్ల వెల్లంల మాజీ ఏకగ్రీవ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరము రైసింగ్ స్టార్ యూత్ సభ్యులు గజమాలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అద్దెల లింగారెడ్డి, ఓర్సు శ్రీరాములు, పొనుగోటి పాండు రావు, మోటెలింగయ్య, బుచ్చయ్య వెంకన్న లింగయ్య,మల్లేష్ ప్రసాద్, గణేష్,ప్రశాంత్,భాస్కర్,శేఖర్,శంకర్సుమన్ రెడ్డి, గ్రామ ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

**రామన్నపేట :** మండలంలోని బోగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ అంతటి పద్మా



రమేష్ గౌడ్ తన ఐదు సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బత్తుల ఉమా రమేష్ యాదవ్ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మధ్యపూరి పద్మయ్య యాదవ్, పబ్బు ధనుంజయ గౌడ్, కడారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్. సర్పంచ్ పదవీకాలం ముగిసిపోవడంతో సర్పంచ్‌లకు ఘనంగా సన్మానాలు నిర్వహించారు. జెడ్పిటీసీ పాశం సురేవందర్ రెడ్డి మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్యను పాలకవర్గం సభ్యులకు ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. యరగండ్లపల్లి పంచాయితీ కార్యదర్శి పద్మ, స్థానిక సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి వారికి మెమొంటో లను అందజేశారు. అజిలాపురం గ్రామ సర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్యను కార్యదర్శితో పాటు గ్రామ



ప్రజలు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ సన్మానాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ ఐతపాక జంగయ్యను, భీమనపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిని, సరంపేట గ్రామ పంచాయితీ కార్యదర్శి రాకేష్ స్థానిక సర్పంచ్ వెనమల శోభ మధుకర్ తో పాటు పాలకవర్గ సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించి మెమొంటో లను బహుకరించారు. లెంకలపల్లి గ్రామ సర్పంచ్ పాక నగేష్ని, రాజుపేట తండా సర్పంచ్ నున్సావద్ సక్కుబాయి బిచ్చు నాయక్, కమ్మగూడ గ్రామ సర్పంచ్ నిర్మల లుర్దయనూ, ఆ పార్టీ శ్రే ణులు ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

**చిలుకూరు :** సర్పంచుల పదవీకాలం ముగిసినందున మండలంలోని అన్ని గ్రామాల



సర్పంచులను ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్‌పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపిడి వో ఈదయ్య ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో అన్ని గ్రామాల సర్పంచులు ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను తీర్చుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ కొనసాగారు అని తెలిపారు. నూతన సర్పంచ్‌లను ఎన్నుకొని నియమించే వరకు నేటి నుంచి వచ్చే స్పెషల్ ఆఫీసర్లు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ రూట్‌లో బస్సును పునరుద్ధరించాలి




నాగారం, మేజర్‌న్యూస్ : నాగారం మండలం పసునూర్ మోడల్ స్కూల్ రూట్ లో సూర్యాపేట నుండి హైదరాబాద్ వయా గోరంట్ల, కొత్తగూడెం, తుంగతుర్తి నుంచి బయలుదేరి ఆర్టిసి బస్సు ఇటీవలే రావడం లేదు. దీని వలన విద్యార్థులు, ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే బస్సుని యదావిధిగా నడిచే విధంగా చేయాలని స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రయాణీకులు కోరుతున్నారు.

# ఎల్‌వోసి అందజేసిన ఎమ్మెల్యే



మోత్కూర్, మేజర్‌న్యూస్ : అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో డయాలసిస్ చికిత్స చేయించుకుంటున్న స్థానిక సాయినగర్ కాలనీకి చెందిన మాల్యాల వీరాచారికి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 1,50,000 ల (ఎల్ వో సి) ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆయన నివాసంలో గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న, నర్సింహ, సమిరోద్దిన్, నరేందర్ రెడ్డి, నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్ పార్వతీశ్వరరావుకి వినతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కట్టెల శివకుమార్ మాట్లాడుతూ గుర్రంపోడు మండలం చామలేడు గ్రామం కాల్వకట్ట బాటను పాడు చేయుట వారిపై చర్యలు తీసుకోవాలని రైతులతో కలిసి జిల్లా అధికారిని కొనడం జరిగింది ముత్యాలమ్మ కుంట కు నీటిని నింపుతూ మార్గమధ్యంలో సుమారు 150 ఎకరాల పైన సాగునీరు అందించబడుతున్న ఈ కాల్వ సుమారు నైజాం ప్రభుత్వంలో నిర్మించడం జరిగింది ఇద్దరు వ్యక్తులు ఈ కాల్వ కట్టను బాటను పాడు చేయటం వలన ప్రభుత్వానికి నష్టం చేస్తూ ఇతర పక్క పంట పొలాలకు వారి ప్రజలకు ఆటంకం కలగడం జరుగుతుంది. కావున జిల్లా అధికారులు కాల్వకట్ట బాటను రక్షించి గ్రామ ప్రజలకు రైతులకు న్యాయం చేయవలసిందిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జక్కలి నాగమ్మ జక్కలి సాయిలు సిరాజ్ బొడ్డుపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి మల్లేష్, నీలకంఠ యలదిరి, మల్లయ్య పాల్గొన్నారు.

# నిర్మలా సీతారామన్ ఎకౌంటు బడ్జెట్ అంకెల గారడి

## – సిపిఎం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంకెల గారడి, దీంతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని సిపి ఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి విమర్శించారు. ఈ ఐదేళ్ల కాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలకు ఎంత మాత్రం ప్రయోజనం జరగలేదన్నారు. పార్లమెంటులో ఐదేళ్ల కాలంలో సాధించిన పురోగతి గురించి చెప్పిందే గాని దాని ద్వారా ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం జరిగిందో చెప్పలేదన్నారు. క్రమంగా వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరగడం పండించిన పంటలకు మద్దతు ధరలు రాకపోవడంతో తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని, మార్కెట్ స్థిరీకరణ, వడ్డీ లేని వ్యవసాయ రుణాల ప్రస్తావన లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాలు, కనీస వేతనాలు పెంపునకు కృషి లేదన్నారు. పేదలు వినియోగించే పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలను నియంత్రించడంలో ఎలాంటి చర్యలు తీసుకుంటు న్నారో వివరించలేద న్నారు. వెనుకబడిన ప్రాంతాలు, మైనార్టీల అభివృద్ధికి ఇలాంటి చర్యలు తీసుకు న్నారు చెప్పలేదన్నారు. వేతన జీవులకు ట్యాక్సీ కట్టే వారికి ఎలాంటి రిలాక్సేషన్ ఇవ్వలేదన్నారు. కార్పొరేట్ శక్తులకు మాత్రం ట్యాక్స్ ఎగ్జామినేషన్ ఇవ్వడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రజలు ఇండ్లు నిర్మించడానికి బ్యాంకుల్లో రుణాలు తీసు కుంటే వడ్డీ మీద వడ్డీ వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లాభా లలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో నిరుద్యోగుల సంఖ్యని పెంచింది తప్ప తగ్గించలేద న్నారు. మొత్తం గా పరిశీలిస్తే నిర్మల సీతారామన్ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసే విధంగా ఉందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్‌తో ఏమి ఒరిగేది లే దని కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా ఉందన్నా రు. ఈ బడ్జెట్‌కి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నూతనకల్, మేజర్‌న్యూస్ : పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గుడితండా గ్రామానికి చెందిన పాతులోతు శ్రీను (45) గత రెండు సంవత్సరాలుగా



కడుపునొప్పి, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం రాత్రి చిల్పకుంట్ల గ్రామ శివారులోని తాను కౌలు చేసే వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని స్థానిక ఎస్సై సిహెచ్ నరేష్ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. భార్య పాతులోతు మైలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# దశదినకర్మకు హాజరైన ప్రజాప్రతినిధులు





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సోమ్లా తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాటోత్ అప్పా నాయక్ తల్లి, చిల్ప కుంట్ల గ్రామానికి చెందిన బిక్కి పద్మల దశదినకర్మకు గురువారం ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ శాసన సభ్యులు రామచంద్ర నాయక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీ టీసీలు పన్నాల రమా మల్లారెడ్డి, సజ్జన్ నాయక్, నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, కట్ట మల్లా రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, సామ ఉపేందర్ రెడ్డి, గంగయ్య, రవీందర్ నాయక్, గుగులోత్ కృష్ణ, బద్రి, నెహ్రూ నాయక్, దేవరకొండ సాయి హాజరై మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.

# గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## పల్నాటి వెంకట్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల కాలంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను దేశంలోని ప్రతి గ్రామానికి చేర వేయాలని గావ్ చలో అభియాన్ నల్గొండ కన్వీనర్ పల్నాటి వెంకట్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రం చికోటి ఫంక్షన్ హాల్లో గురువారం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ కేంద్రాలలో ప్రతి వార్డు ఇన్చార్జులు ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు వాటి వలన కలిగిన లాభాలను తెలియజేయాలని నిర్ణయించారు. అనంతరం నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 6 వరకు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓట్ల కొరకు అర్హత కలిగిన వారు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, అసెంబ్లీ ఇన్చార్జి దూడల భిక్షం గౌడ్, మండల ఇన్చార్జి గుజ్జుల సురేందర్ రెడ్డి, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, గావ్ చలో అభయాన్ కన్వీనర్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కో కన్వీనర్ కడారి ఐలయ్య, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జి కాసు వెంకటేశం గౌడ్, ఎల్లంకి పాండు, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, బుడ్డా సురేష్, మలిగే శ్రీశైలం, ఎర్ర గణేష్, బాతురాజు తరుణ్, మారగొని గణేష్, వంగాల రామ్ గౌడ్, బడుగు కృష్ణ, వనం హరికృష్ణ, ఎండి మోహినిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల హామీలను అమలు చేయాలి : సిపిఎం



చిట్యాల, మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీ కార్మికు లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామం లో గురువారం నాడు నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) దిమ్మె పై సంఘం నాయకులు మేడి శంకరయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న నగేష్ మాట్లాడుతూ కనీస వేతన చట్టాన్ని అమలు పరచటం లో పాలక పక్షాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికులచే ప్రభు త్వాలు వెట్టిచాకిరి చేయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు మెట్టు నర్సింహా, పరమేష్, సర్పంచ్ బాబు, మాజీ సర్పంచ్ మైల యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు దుర్గయ్య, యాదయ్య, నర్సింహా పాల్గొన్నారు.

# గుండెపోటుతో వీఆర్ఏ యాదయ్య మృతి



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం గ్రామ రెవిన్యూ సహాయకులను ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖలలో, లస్కర్, హెల్పర్‌లుగా నియమించడం జరిగింది. కానీ వారికి ఎంప్లాయిస్ గుర్తింపు సంఖ్య, వేతనాలు రాకపోవడంతో గత అరునెలలుగా ఇబ్బందులు పడుతూ, వలిగొండ మండలంలో ఇరిగేషన్ శాఖలో లస్కర్‌గా విధులు నిర్వహిస్తూ ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది గురువారం గుండెపోటుతో పెద్దగోని యాదయ్య మృతి చెందడం జరిగింది. యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, పూర్వపు విఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. హెల్పర్, లస్కర్‌గా నియమించిన వారికి ఎంప్లాయిస్ గుర్తింపు సంఖ్య, వేతనాలు త్వరగా వచ్చేవిదంగా చూడాలి అని అధికారులను వారు కోరినారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు మేకల, యాదగిరి, చిత్తలూరి స్వామి, సాయి మల్లు, స్వామి, కానుగుల శ్రీనివాస్, ఎడ్ల వెంకన్న, బుంగ చరణ్ రాజ్, ఈదుల బాలస్వామి, బందెల వీరస్వామి, దొడ్డి ప్రేమయ్య, కడారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను సన్మానించిన విశ్వబ్రాహ్మణులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మారోజు అనంత చారి ఆధ్వర్యంలో ప్రముఖ కవి అభినవ పోతన డాక్టర్ కూరెళ్ళ విట్టలా చార్యకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా గురువారం వెల్లంకిలో ఆచార్య కూరెళ్ళ విఠలాచార్యను గ్రంథాలయంలో మండల విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీలు ఆకవరం మధుబాబు, కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు ప్రకటించడం విశ్వబ్రాహ్మణ జాతికే గర్వకారణమని, ఈ మండలాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు చోల్లేటి పాండురంగాచారి, ఆకవరం శ్రీనివాసచారి, కాంజోజు శ్రీనివాసాచారి, గంధమోజు దశరథ చారి, శ్రీరామోజు నరసింహచారి, మారోజు రాఘవాచారి, కాంజోజు పాండురంగ చారి, శుభకోటి శశి కృష్ణమాచారి,వెలకుర్తి నరసింహచారి, జానా చారి, శానగొండ పూర్ణ చారి, శానగొండ హేమంతు,మూసోజు నరేష్, శ్రీను, నరేష్చారి పాల్గొన్నారు.

# ఎలిమినేటి మాధవరెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



భువనగిరి మేజర్‌న్యూస్ః యాదాద్రిభువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి కుమారుడు ఎలిమినేటి మాధవ రెడ్డి జన్మదినం సందర్మంగా జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ రక్తదాన శిభిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి రక్తదానం చేసారు. ఈ కార్యక్రమములో స్దానిక జెడ్‌పిటిసి బీరు మల్లయ్య, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పగిడిమర్రి వీరేశం, సాజిత్, డొప్ప వెంకటేశ్, యాట నాగరాజు,బచ్చు వెంకటేశ్, ఆయూబ్, గోపి, ఉస్మాన్ చైదరి, గఫర్ తదితరులు పాల్గోన్నారు.

## ఈద్గా ఖబ్రస్థాన్లకు ప్రహరీ గోడకు నిధులు కేటాయించాలని

# ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేత



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న ముస్లిం మైనార్టీల ఈద్గా, కబ్రిస్తాన్లకు ప్రహరీ గోడ నిర్మించేందుకు ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నిధులు కేటాయిస్తానని మైనార్టీ సోదరులకు హామీ ఇచ్చారు. ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మైనార్టీ నాయకులు పాషా, రషీద్ తదితరులు ఉన్నారు.

# కొండమల్లేపల్లి సర్కిల్ నూతన సీఐగా ధనుంజయ్య

## – గురువారం బాధ్యతలు స్వీకరించిన సిఐ



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి సర్కిల్‌లో నూతనంగా సీఐగా ధనుంజయ్య గౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కొండమల్లేపల్లి సర్కిల్లో సీఐగా విధులు నిర్వహించిన రాఘవేందర్రెడ్డి రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల స్టేషన్ హౌస్‌లో సీఐగా బదిలీపై వెళ్లగా, హైదరాబాద్లో ఇంటలిజెన్స్ సీఐగా విధులు నిర్వహించిన ధనుంజయ్య గౌడ్ అక్కడి నుండి బదిలీపై కొండమల్లేపల్లి సర్కిల్కు సిఐ వచ్చారు. ఈ సందర్భంగా గురువారం కొండమల్లేపల్లి సర్కిల్లో బాధ్యతలు స్వీకరించిన సీఐ ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ ఎక్కడైనా శాంతి భద్రతల విషయంలో స్థానికులు పోలీసులకు పోలీసులకు సహకరించినట్లు అయితేనే పర్యవేక్షణ సులువు అవుతుందని, అందరూ సహకరించాలని కోరినారు.

# కొండమల్లేపల్లి పాత్రికేయ మిత్రులందరికీ కృతజ్ఞతలు

- సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు
- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సహకారంతో అభివృద్ధి
- జిపికి పన్నులు కట్టినవారికి కూడా ధన్యవాదాలు
- సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్



గంధం సురేష్
ఉప సర్పంచ్ కొండమల్లేపల్లి



కుంభం శ్రీనివాస్ గౌడ్
సర్పంచ్

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : తాను కొండమల్లేపల్లి మేజర్ గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా ఐదు సంవత్సరాల పదవీ కాలంలో సహకరించిన కొండమల్లేపల్లి పట్టణ గ్రామ ప్రజలందరికీ, సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేఖరులు అందరికీ పేరుపేరునా తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లుగా కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. తాను సర్పంచ్ గా కొనసాగిన 2019 జనవరి నుంచి 2024 ఫిబ్రవరి 1 వరకు ఐదు సంవత్సరాల పదవీకాలంలో స్వతంత్ర అభ్యర్థిగా దీవించి గొప్ప విజయాన్ని అందించినప్పటికీ తాను గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అప్పటి స్థానిక శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆశీస్సుల కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరి అభివృద్ధి కోసం కృషి చేశాను అన్నారు. నిత్యం మిషన్ భగీరథ నీటి సరఫరాను పర్యవేక్షిస్తూ అన్ని వార్డులలో మురుగు నీటి వ్యవస్థను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా దాదాపుగా 85% పనులు చేసి పూర్తి చేయడం జరిగింది అన్నారు. అంతర్గత రహదారుల కోసం మట్టి రోడ్లను కూడా వేసాము అన్నారు. ఎన్ఆర్జిఎస్, రూర్బన్ నిధుల ద్వారా ఈ గ్రామంలో సిసి రోడ్లను వేసి మార్పు తీసుకురావడం కొరకు కృషిచేసాము అన్నాడు. అలాగే ఎల్ఈడి లైట్లతో చీకటి కోణాన్ని తొలగించాను అన్నారు. రహదారి వెంట సెంట్రల్ లైటింగ్ సిస్టంని కూడా అభివృద్ధి చేశాము అన్నారు. ఈ గ్రామంలో పల్లె ప్రగతి ద్వారా పార్కులను, నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పట్టణంలో కూరగాయల మార్కెట్, జెబీలో నూతన పార్క్ నిర్మాణం, శ్రీ శక్తి భవనం మానవ వనరుల అభివృద్ధి కార్యాలయం, రైతు వేదిక, స్మశాన వాటిక (వైకుంఠ ధామం), నూతన డంపింగ్ యార్డ్, చుట్టూ ప్రహరీ నిర్మాణం, కొత్త చెత్త వాహనాలు (ఆటో), ఫిష్ మార్కెట్ ఐస్ మేకింగ్ కంపెనీ బస్ షెల్టర్ (నల్లగొండ రోడ్డు ), హైదరాబాద్ రోడ్‌లో మిషన్ భగీరథ పథకం ద్వారా ట్యాంక్ నిర్మాణం వంటి అభివృద్ధి పథకాలు పూర్తి చేయడం జరిగింది అన్నారు. తాను సర్పంచ్‌గా కొనసాగిన అన్ని రోజులు ఉపసర్పంచ్ గంధం సురేష్, ఎంపిటిసి సభ్యులు, జడ్పిటిసి సభ్యులు పసునూరి సరస్వతమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరబాబు, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అన్నారు. కోతుల బెడద, పందుల బెజవాడ నుంచి కూడా నివారణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అన్నారు. పదవి కాలంలో సహకరించిన మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బందికి, ప్రభుత్వ వైద్య సిబ్బందికి,ప్రభుత్వ అంగన్వాడీ సిబ్బందికి, శాంతిభద్రతలు కాపాడిన పోలీస్ సిబ్బందికి, గ్రామపంచాయతీ అభివృద్ధికి వివిధ రూపాల్లో పన్నులు కట్టిన గ్రామ ప్రజలందరికీ, అన్ని విధాలుగా సహకరించిన పాత్రికేయ మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు గ్రామ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ తెలుపుకున్నారు. ఐదు సంవత్సరాల పదవి కాలంలో తాను అనుభవించిన పదవీ కాలానికి, తాను పదవిలో ఉన్నన్ని రోజులు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# దుకాణదారులపై నమోదైన కేసులు ఎత్తివేయాలని వినతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : దుకాణదారులపై నమోదు అయిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ చేనేత భవన్‌లో రాష్ట్ర చేనేత జోలి శాఖ కమిషనర్ అలుగు వర్షిని కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేష్, ప్రధాన కార్యదర్శి భారత లవ కుమార్ లు మాట్లాడుతూ దుకాణదారుల అవగాహనరాహిత్యం అధికారి ఇచ్చిన తప్పుడు ప్రచారంతో వస్త్ర దుకాణాల్లో వినియోగదారులు రాక పూర్తి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత దుకాణదారులకు పవర్ లూమ్స్, హ్యాండ్లూమ్స్ నేతలపై అవగాహన కల్పించాలని, మరోసారి తప్పులు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. చేనేత వస్త్రాలను ప్రింటెడ్ చీరలుగా చిత్రీకరించడంతో చేనేత పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపిందని దీంతో వినియోగదారులలో అనుమానాలు కలిగాయని అన్నారు . కొన్ని చేనేతలను పవర్ లూమ్ పై వేసి వస్త్రాలు తయారీని ప్రింటెడ్ గా చిత్రీకరించారని తెలిపారు. పేటెంట్ హక్కు కలిగిన పోచంపల్లి డిజైన్లను అహ్మదాబాద్ సూరతులు ప్రింట్ చేసి హైదరాబాద్ నగరాలతో పాటు పెద్దపెద్ద నగరాల్లో విక్రయిస్తున్నారని వాటిపై చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై అసోసియేషన్ ప్రతినిధులు కర్నాటి బాలరాజు, సురపల్లి శ్రీనివాస్, సీత లక్ష్మణ్, గుండు ఉప్పలయ్య, మంగళపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెను జయప్రదం చేయండి

## దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు




యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ః ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. గురువారం భువనగిరిలోని సందరయ్య భవనంలో భువనగిరి పట్టణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల ముఖ్య సమావేశం కొండయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గం మీ దాడి చేయడడం సరైనది కాదని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు, వారి ప్రయోజనాలకోసం సంపదను కట్టబెడుతున్నారని, పని చేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటికి ఎలాంటి కార్మిక చట్టాలు అమలు కాకపోవడంతో అనేక ఆందోళన పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఉన్న చట్టాలను తీసేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం వ్యతిరేకించాలని దీనితోపాటు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు చెప్పడానికి చూస్తూ కార్మిక వర్గాన్ని బానిసలుగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నానని విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,నాయకులు యాదగిరి నరసింహ సుదర్శన్, సంతోష్, ఐలయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.